29మార్చ్ 2001 రూ. 7

# ఆంధ్రభూమి

సచిత్ర వార పత్రిక



## అడల్ట్స్ ఓన్లీ కథ!


# పున్నమి అంకితం

### ప్రతాప వెంకట సుబ్బారాయుడు

రాత్రి ఎనిమిది గంటలు.

మల్లెలు, పండువెన్నెల పోటీ పడుతున్నాయి.

తెల్లచీరలో, వెల్లువెత్తుతున్న కోరికల కెరటాల తాకిడికి వేడెక్కిపోతూ అరేబియన్ గుర్రంలా ఆత్రంగా ఎదురు



చూస్తోంది సందీప్తి.

ఎదురు చూపులో క్షణాలు... నిముషాలై... గంటలై భారంగా దొర్లుతున్నాయి.

రోజూ సాయంత్రం ఆరుకాగానే మల్లెపూలతో రెక్కలు తొడుక్కున్న మన్మధునిలా ఎదుటవాలే శ్రీధనుష్ పున్నమినాడు మాత్రం ఆలస్యంగా వస్తాడు. పెళ్లయిన సంవత్సరం నుండి చూస్తోంది. పొరబాటున కూడా పున్నమినాడు తొందరగా రాడు. మొదట్లో అంతగా సీరియస్‌గా తీసుకోలేదు. రాన్రాను పున్నమినాడే ఎందుకలా ఆలస్యంగా వస్తున్నాడన్న అనుమానంతో నిలదీసింది.

ఏవేవో కారణాలు చెప్పాడు.

తనూ గట్టిగా పట్టించుకోదల్చుకోలేదు.

కొత్తగా పెళ్ళయింది. కోరికలకి కళ్ళాలు లేని రోజులు. అందుకే సీరియస్‌గా తీసుకోలేదు.

కొత్తగా పెళ్ళయిన జంటలకి పున్నమి అంటే పండగ.

చుట్టూ తెల్లని చల్లని వెన్నెల పరుచుకుని వుంటే, నైట్ క్వీన్ పరిమళం నాసికలోంచి లోపలికి ప్రవేశించి నరనరాన్ని ఉత్తేజితం చేస్తూ... మదన కదన రంగానికి సిద్ధం కమ్మని ప్రేరేపిస్తుంటే- స్పర్శ... ఆలింగన... చుంబనాది కార్యక్రమాల్తో ప్రారంభించి మెల్లమెల్లగా ఆమెలో అతను ఐక్యమైపోవడం ప్రకృతి కార్యమైనా, అనుభవైక వేద్యమైన రసరమ్యానుభూతి. ఆ తృప్తి అనిర్వచనీయం. మాటల్లో చెప్పలేని, అక్షరాల్లో పెట్టలేని మధురానుభూతి అది.

అలాంటిది పున్నమినాటి ఆనందానుభూతికి తననెందుకు దూరం చేస్తున్నాడు. మిగిలిన రోజుల్లో వాత్స్యాయన కామసూత్రాల్ని ఔపోసన పట్టిన మదనుడిలా కదంతొక్కి శృంగార రసామృతాన్ని సంతృప్తిగా గ్రోలేలా చేసే శ్రీధనుష్ పున్నమినాడు మాత్రం స్తబ్దంగా వుండిపోవడానికి కారణమేమిటి?

పావు తక్కువ పన్నెండు గంటలు.

టాంక్‌బండ్ విగ్రహాల మధ్య వున్న పచ్చగడ్డి మీద కూర్చుని వున్నాడు శ్రీధనుష్. అతని మనసంతా కకావికలంగా వుంది.

తన గురించి సందీప్తి ఏమనుకుంటోందో? ఇవాళ కాకపోయినా రేపయినా తను కారణం చెప్పాల్సిందే. తమమధ్య ఎటువంటి పొరపొచ్చాలు రాకూడదనుకుంటే, తాత్సారం చేయకుండా నిజం చెప్పడమే మంచిది. ఎప్పటికైనా చెప్పాల్సిందే. దాన్ని ఎంత త్వరగా చెబితే అంతమంచిది.

కానీ చెప్పడమెలా? అన్నదే అతని మెదడుని తొలిచేస్తున్న సమస్య.

చెబితే సమస్య మరింత జటిలం అవవచ్చు.

అవుతుంది కూడా, సమస్య అలాంటిది.

కానీ ఇలా దొంగలా ఎన్ని పున్నములు తప్పించుకుని తిరగగలడు?

అతని బుర్ర వేడెక్కిపోతోంది.

అతనికి కొద్ది దూరంలో కూర్చున్న ఆఖరి ప్రేమికుల జంట కూడా వెళ్ళిపోతున్నారు.

ఇంట్లో తన కోసం ముస్తాబు చేసుకుని ఎదురు చూస్తుండే సందీప్తి గుర్తొచ్చింది.

మళ్ళీ అతని మనసులో చేదు నిండింది.

గతం గుర్తొచ్చింది.

చదువునే రోజుల్లో బేచిలర్‌గా ఒక ఇంట్లో అద్దెకుండేవాడు.

ఆ ఇంటి ఓనర్ కామేశ్వర్రావుకి

చదువుకునే వాళ్ళంటే చాలా ఇష్టం.

ఎందుకంటే- ఆయన చిన్నప్పుడు చదువుకోవాలనుకున్నా, స్థితిగతులు చదువుకి దూరంగా వుండేలా చేశాయి. అనేక వ్యాపారాలు చేసి ఇప్పుడో స్థాయికి చేరాడు.

ఒక ఆదివారం రూమ్ కోసం వెదుకుతున్న శ్రీధనుష్ బయట కుర్చీలో కూర్చున్న కామేశ్వరరావుని అడిగాడు ''రూములేమన్నా ఖాళీగా వున్నాయా?'' అని.

'బేచిలర్స్‌కి అద్దెకి ఇవ్వమయ్యా' అని వచ్చే సమాధానానికి ముందే ప్రిపేరయివున్నాడు.

కానీ ఆశ్చర్యంగా ఆయన ''నీ చేతుల్లో వున్నది నీ సర్టిఫికెట్స్ ఫైలేనా '' అని అడిగాడు.

అవునన్నాడు.

ఆయన దాన్ని తీసుకుని చూసి ''మెరిట్ స్టూడెంట్‌వన్నమాట! పైగా ఎకనమికల్లీ బేక్‌వర్డ్ ఫామ్లీ నుండి వచ్చావు. తప్పుడు పన్లేవీ నువ్వు చేయవన్నది నీపై నాకేర్పడిన నమ్మకం. పై గదిలో మంచిరోజు చూసి జాయినయిపో. చక్కగా చదువుకో. పై చదువులు చదవాలన్నా, డబ్బుకేమయినా ఇబ్బంది కలిగినా అడగడానికి మొహమాట పడొద్దు. నేను చదువుకోలేకపోయాను. అందుకే చదువుకునే వాళ్ళంటే నాకు అభిమానం'' అన్నారు.

తర్వాతి రోజే ఆ గదిలోకి మారిపోయాడు.

మొదట్నుంచి చెడు స్నేహాలకి అలవాట్లకి దూరంగా వుండేవాడు. దృష్టిని చదువుమీదే నిలిపేవాడు.

చాలా కాలానికి కామేశ్వర్రావుకి అపరంజి బొమ్మలాంటి మెరుపుతీగ కూతురొకటుందని తెలిసింది. అదీ కాకతాళీయంగా, ఎప్పుడూ తలొంచుకుని తిరిగే తనకి దగ్గరలో సంపెంగపూల వాసన, హాయైన అనుభూతి కలగడంతో ఒక్కసారి తలెత్తి సంభ్రమాశ్చర్యాలకి లోనయ్యాడు.

అప్సరసల గురించి చందమామ పుస్తకాల్లో చదివాడు. శృంగార నాయికల వర్ణనలని అనేక రచనల్లో చదివాడు. కాని అవేవీ ఈమెకి సరిపోవనిపించింది.

సృష్టిలో కొన్ని అసాధ్యాలు వుంటాయి. అందులో ఆ అందాన్ని వర్ణించడమొకటి.

కొద్ది క్షణాల తర్వాత అతి బలవంతంగా మనసుని శరీరాన్నీ స్వాధీనంలోకి తెచ్చుకున్నాడు.

కామేశ్వర్రావుగారు తనమీద పెంచుకున్న నమ్మకం కళ్ళు దించుకునేలా, ఇల్లిచ్చి ఏ సహాయం కావాల్సొచ్చినా చేస్తానన్న ఆయన మంచి మనసు ముందడుగు వేసేలా చేసింది.

ఆమె పేరు అపర్ణని మాత్రం తెలుసుకున్నాడు.

ఆ తర్వాత చదువు మీద దృష్టి నిలపడం కష్టమయిపోయింది. ఇహ అక్కడుంటే అటు చదువుపోతుంది, తన మీద వున్న నమ్మకమూ సడలిపోతుంది. అందుకే ఆ రూమ్ ఖాళీ చేసేద్దామనుకున్నాడు.

ఆ విషయం చెప్పేలోగానే కామేశ్వర్రావుగార్ని ఒకసారి కలవమని కబురొచ్చింది.

"మన పెళ్ళయ్యాక మొదటి రాత్రి మాత్రం పౌర్ణమి అయి వుండాలి. పౌర్ణమి నాది, నాది మాత్రమే కావాలి." అతని గుండెల మీద పడుకుని "అగ్ని సాక్షిగా పెళ్ళాడే మనం చంద్రుని సాక్షిగా ఏకమవుదాం... సరేనా" అంది. ఆమెని దగ్గరకి తీసుకుని నుదుటిపై చుంబించి.. "ఈరోజు చెబుతున్నా నా ప్రియురాలికి నేను తాజ్‌మహల్‌ని ఇవ్వలేను కానీ..పున్నమిని రాసిస్తున్నాను. నాకు పున్నమి అంటే నువ్వు- అంతే!" అన్నాడు.

'విషయమేంటో?' అని రకరకాలుగా ఆలోచించుకుంటూ వాళ్ళింట్లోకెళ్ళాడు.

''రావయ్యా శ్రీ. నీతో కొద్దిగా మాట్లాడాలి. ఎప్పటి నుండో అనుకుంటున్నాను. ఇన్నాళ్ళకి కుదిరింది. నిన్ను బాగా పరిశీలించానోయ్. నువ్వు మాకు బాగా నచ్చావు. నీ ప్రవర్తన, వినయ విధేయతలు, కష్టపడి పైకి రావాలనే తత్వం అన్నీ... అన్నీ నాకు నచ్చాయి. అందుకే నేనో నిర్ణయానికి వచ్చాను. నీకిష్టమయితే... మీ పెద్దవాళ్ళు ఒప్పుకుంటే మా అమ్మాయిని నీకిద్దామనుకుంటున్నాను'' అన్నారు.

శ్రీధనుష్‌కి ఒక్కసారి 'కలయో.. నిజమో.. లేక వైష్ణవ మాయయో' అన్న అనుమానం కలిగింది. అడక్కుండానే దేవుడు కామేశ్వర్రావు రూపంలో వరం ఇస్తున్నట్టనిపించింది.

ఆ తర్వాత పెద్దవాళ్ళ సమక్షంలో సంప్రదింపులు... ఇచ్చి పుచ్చుకోవడాలు, ముహూర్త నిర్ణయాలు జరిగిపోయాయి.

వాళ్ళిద్దరి పేర్ల క్రింద ముహూర్తం మాత్రం ఎనిమిది నెలల తర్వాత మాత్రమే వుందని పురోహితుడు అనడంతో ''పోన్లెండి అప్పటి దాకా పిల్లలు హద్దులు దాటకుండా ప్రేమించుకుంటారు. అదో మధురానుభూతి'' అని పెద్దగా నవ్వేశాడు కామేశ్వర్రావుగారు.


అప్పటి నుండి వాళ్ళిద్దరూ పెళ్ళి కాకుండానే చిలకాగోరింకల్లా తిరగసాగారు.

అపర్ణకి పున్నమి అంటే పంచప్రాణాలు.

పౌర్ణమి రోజున డాబా మీద కూర్చుని చంద్రుని వంక తదేకంగా చూస్తూ ''శ్రీ... నాకు చిన్నప్పటి నుండి పున్నమంటే ప్రాణం. చూడు జగతిపై ఆ చంద్రుడు వెన్నెల ఎలా వెదజల్లుతున్నాడో. సృష్టిలో అందాలన్నీ ఒక ఎత్తు, పున్నమి ఒక ఎత్తు. మల్లెల సౌరభాన్ని చల్లని సమీరం మంద్రంగా మోసుకొస్తుంటే ఒళ్ళంతా పులకించిపోవటం లేదూ. చిన్నప్పటి నుండి చంద్రునితో మన బంధం పెనవేసుకుని వుంటుంది. చంద్రుణ్ణి చూపిస్తూ గోరు ముద్దలు తినిపిస్తున్నప్పటి నుండి, మనసుకి నచ్చిన మగాడిని మనువాడి తనువును సమర్పిస్తున్నంత వరకు ఎన్నో ఎన్నెన్నో మధురానుభూతులకి సాక్షీభూతమౌ చంద్రుడు.

''మన పెళ్ళయ్యాక మొదటి రాత్రి మాత్రం పౌర్ణమి అయి వుండాలి. పౌర్ణమి నాది, నాది మాత్రమే కావాలి.'' అతని గుండెల మీద పడుకుని ''అగ్ని సాక్షిగా పెళ్ళాడే మనం చంద్రుని సాక్షిగా ఏకమవుదాం... సరేనా'' అంది.

ఆమెని దగ్గరకి తీసుకుని నుదుటిపై చుంబించి.. ''ఈరోజు చెబుతున్నా నా ప్రియురాలికి నేను తాజ్‌మహల్‌ని ఇవ్వలేను కానీ..పున్నమిని రాసిస్తున్నాను. నాకు పున్నమి అంటే నువ్వు- అంతే!'' అన్నాడు.




తర్వాత పెళ్ళి రెండు రోజులుండగా రోడ్డు దాటుతున్న అపర్ణని లారీ గుద్దేసింది.

ఆమె జ్ఞాపకాలు అతన్ని చాలా కాలం ఈ లోకంలో లేకుండా చేశాయి.

దాదాపు పిచ్చివాడయిపోయాడు. అతన్ని మళ్ళీ మామూలు మనిషిని చేసేందుకు అందరికన్నా ఎక్కువగా